కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

చిన్నగూడూరు, ఏప్రిల్ 26: మండలంలోని ఉగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని దూమ్దాతండాకు చెందిన పది కుటుంబాలు శనివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, రెడ్యా స్వగృహంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆర్భాటాలే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీటికి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బానోత్ శ్రీపాల్, భూక్యా బాలు, ఆంగోత్ రమేశ్, హము ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు బర్తాపురం కొమిరెల్లి, ఆయూబ్‌పాషా, బీసు మల్లేశం, యాకన్న, గంగంరాజు, వెంకన్న ఉన్నారు. గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు నూకల గంగరాజు బర్త్ డే సందర్భంగా మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా కేక్ కట్ చేసి గంగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాలోత్ కవిత, రెడ్యానాయక్

చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

బిందు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్

బయ్యారం, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమ పార్టీగా పురుడు పోసుకున్న బీఆర్ఎస్ 24 ఏండ్ల ప్రస్థానం పూర్తి చేసుకొని 25వ ఏటా అడుగుపెడుతోందని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కానీ నేడు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబాటుతో అధోగతి పాలైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండగా, నేడు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా మరో ఉద్యమం తప్పదనే విషయాన్ని చాటి చెప్పాలని తెలిపారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : జిల్లా వ్యాప్తంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించాలని, ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్ నాయక్ హాజరవుతురని పేర్కొన్నారు. అనంతరం ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు భారీగా తరలాలని పిలుపునిచ్చారు.

డోర్నకల్: పార్టీ జెండా గద్దె వద్ద నాయకులు

తొర్రూరు: ఖానాపురంలో గద్దె

ముస్తాబైన జెండా గద్దెలు

తొర్రూరు/ డోర్నకల్, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండాలు ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. ఉదయం ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇందుకు గద్దెలను ముస్తాబు చేశారు. అనంతరం వేలాది సంఖ్యలో హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి సభకు బయల్దేరనున్నారు.

పెద్దవంగర: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కరపత్రాలు పంచుతున్న పార్టీ శ్రేణులు

నర్సింహులపేట: కౌసల్యదేవిపల్లిలో నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

బీఆర్ఎస్ సభకు తరలేందుకు సిద్ధం

- నేటి భారీ సభను జీవితంలో మళ్లీ చూడలేం
- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

దంతాలపల్లి, ఏప్రిల్ 26: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు తరలి వెళ్లేందుకు ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించినందుకు బాధపడుతున్నారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి, కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. ఆదివారం వరంగల్‌లో జరిగే కేసీఆర్ సభ జీవితంలో చూడలేమని, ఎవరూ నిర్వహించలేని విధంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, మాజీ సర్పంచ్ కిసాన్‌నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రోయ్యల సురేష్, నాయకులు వెంకన్న, నాగన్న, నర్సయ్య, వెంకన్న, నాగయ్య, కృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో తరలాలి

నెల్లికుదురు: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలాలని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సభకు తరలేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. మండలం నుంచి వేలాదిగా తరలి వెళ్లాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, నాయకులు బత్తిని అనిల్, బోజ్యా నాయక్, ఆకుల జగ్గయ్య, రవి, గొట్టిముక్కుల ఆదిరెడ్డి, బానోత్ భీముడు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో కదలాలి

పెద్దవంగర: ప్రతి ఒక్కరూ వరంగల్ సభకు ఎప్పుడు వెళ్దామని మాట్లాడుకుంటున్నారని, ప్రజలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలేందుకు ఎదురు చూస్తున్నారని దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో సభకు భారీగా తరలిరావాలని ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో కదలిరావాలని కోరారు. సుధీర్‌కుమార్, వెంకన్న, రాము, స్వామి, వీరభద్ర, రవి, వీరన్నయాదవ్, సీతారాంనాయక్, దస్రునాయక్, విజయ, లక్ష్మీ, బాలునాయక్, రాజేందర్, వెంకన్న, రమేశ్, లక్ష్మయ్య, భిక్షపతి, యాకన్న, అనుదీప్, రాజు, నరేష్, రఘు, దేవ పాల్గొన్నారు.

భారీగా తరలి వెళ్లాలి

నర్సింహులపేట: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లాలని శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలో పోస్టర్లు వేయడంతోపాటు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి అధికారం ఇస్తే ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ అనిల్, గౌస్, మధు ఉన్నారు.

దంతాలపల్లి: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నెల్లికుదురు: మాట్లాడుతున్న బానోత్ సీతామహాలక్ష్మీ

సివిల్ జడ్జికి ఘన సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : జిల్లా కోర్టులో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తించి మల్కాజ్‌గిరికి బదిలీపై వెళ్తున్న జడ్జి తిరుపతిని శనివారం జిల్లా కోర్టులో న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ మరో రెండు కోర్టులకు ఏకకాలంలో అదనపు బాధ్యతలు నిర్వహించి, రెగ్యులర్ కోర్టులో లోక్ అదాలత్‌లో అనేక కేసులను పరిష్కరించడంపై న్యాయశాఖ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని, క్రాంతికుమార్, శైలజ, అనిల్ వెంకన్న, అమరేందర్ పాల్గొన్నారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదైన ఘటన మండలంలో జరిగింది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కంబాలపల్లికి చెందిన కారంగుల దాసు శుక్రవారం రాత్రి తన బైక్‌పై వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన రాకేశ్, కొమురవెల్లి, వీరన్న దాడి చేశారని, బాధితుడు దాసు ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ముగ్గురి రిమాండ్

దంతాలపల్లి, ఏప్రిల్ 26: పలు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజు తెలిపారు. శనివారం ఇటీవల మండల కేంద్రంలో భద్రు అనే వ్యక్తి బైక్ చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో చింతలపల్లికి చెందిన ఎస్‌కే మహమ్మద్, రాసాల మణికంఠ, బీరిశెట్టిగూడెంకు చెందిన మిడతపల్లి నవీన్‌ను అదుపులోకి తీసుకొని విచరించగా తొర్రూరు పరిధిలోని పలు గ్రామాల్లో బైక్‌ల చోరీకి పాల్పడినట్లు నిందుతులు అంగీకరించడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మైనర్లకు జరిమానా

డోర్నకల్, ఏప్రిల్ 26: బైక్ నడుపుతున్న మైనర్లను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. పాత డోర్నకల్ ఏరియాలో ఎస్సై నాగేశ్వర రావు తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా బైక్ నడుపుతున్న మైనర్ బాలురు పట్టుబడ్డారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. బాలురికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

స్వేరోస్ జిల్లా అధ్యక్షుడిగా మహేందర్

తొర్రూరు, ఏప్రిల్ 26: స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా నూతన కమిటీని శనివారం తొర్రూరులో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాషపంగు మహేందర్ స్వేరో, ప్రధాన కార్యదర్శిగా చిర్ర సతీష్‌గౌడ్ స్వేరో ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నెమ్మది రమేశ్, మంగళపెల్లి త్యాగరాజు, అధికార ప్రతినిధిగా వేల్పుల నాగరాజు, కోశాధికారిగా పుల్లూరి ప్రశాంత్, జాయింట్ సెక్రటరీలుగా దాసరి సతీష్, బొల్లికొండ రాజకుమార్ ఎన్నికయ్యారు. స్వేరోస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని బాలల సంరక్షణ అధికారి నరేశ్ సూచించారు. శనివారం పట్టణంలోని లక్ష్మీ నర్సింగ్ హోమ్‌లో ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయటం నేరమని, పిల్లలు వద్దు అని అనుకుంటే వారు ప్రభుత్వానికి అప్పగించాలని చెప్పారు. పిల్లలు దత్తత కావాలకునే వారు వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకుని దత్తత పొందే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమేశ్, వెంకన్న, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తొర్రూరు, ఏప్రిల్ 26: మండలంలోని చర్లపాలెంలో బాధిత కుటుంబాలను శనివారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా నాయకుడు (ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్) పరిపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో హనుమాన్ల ప్రేమలత మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కాగా ఇటీవల మరణించిన చెవుల నరసయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం నింపి ఆర్థికసాయం అందించారు. ఆటో ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన ధర్మారపు సాయమ్మ, ధర్మారపు సాలమ్మ, ధర్మారపు సాయిలు, ధర్మారపు మైసయ్య కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందించారు. బీఆర్ఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల మాజీ జడ్పీటీసీ జిల్లా ఫ్లోర్‌లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు, చర్లపాలెం మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, గ్రామ అధ్యక్షుడు జినుగ అనంతరెడ్డి, పెరటి మురళీకృష్ణారెడ్డి, ఏకు మల్లారెడ్డి, అన్నారపు రాములు, మిరియాల కరుణాకర్‌రెడ్డి, నక్క మహేందర్, సింగారం సతీష్, గజ్జి యాకయ్య, చెవుల వెంకన్న యాదవ్, ధర్మారపు దిలీప్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'భూ భారతి'పై సదస్సులు

బయ్యారం/గార్ల, ఏప్రిల్ 26: భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు బయ్యారంలోని కోదండరామస్వామి కల్యాణ మండపం, గార్ల మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగాయి. ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి భూ భారతి ద్వారా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ విజయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మేంద్రాచారి, ఆర్డీవో కృష్ణవేణి, డీఏవో విజయ నిర్మల, ఏడీఏ శ్రీనివాస్, ఎంపీడీవో విజయలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ శారద, ఎంపీడీవో మంగమ్మ, ఏవో రామారావు పాల్గొన్నారు.

అనర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారు

ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకే ఇస్తున్నారని, అర్హులకు ఇవ్వట్లేదంటూ జగ్గుతండా వాసులు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ఇళ్లు ఉన్నవారికే ఇళ్లు మంజూరు చేస్తున్నారని, రాజకీయ నాయకుల జోక్యంతో అర్హులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. పరిశీలించిన తర్వాతే అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ క్రమంలోనే జగ్గుతండాకు స్వాతంత్ర్య సమరయోధుడు అచ్చయ్య బిడ్డ సుశీల 'అయ్యా కాళ్లు మొక్కుతా.. మాకు ప్రభుత్వం కేటాయించిన భూమిని తీసుకున్నారు.. మళ్లీ అప్పగించండి' అంటూ కలెక్టర్‌ను వేడుకుంది.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని కలెక్టర్‌కు చెబుతున్న జగ్గుతండా వాసులు

40 కిలోల బస్తాకు నాలుగు కిలోలు కోత

కొనుగోలు కేంద్రాల్లో మోసంపై ఎమ్మెల్యే కనకయ్య దృష్టికి తీసుకెళ్లిన రైతు

ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడుతున్న రైతు

గార్ల, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు దగా చేస్తున్నారని రైతు బానోత్ బాలాజీ ఆరోపించారు. మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి కొందరు రైతులు తీసుకెళ్లారు. 40 కేజీలు బస్తాకు నాలుగు కేజీలు తరుగు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కొనుగోలు కేంద్రాల వద్ద దళారీ వ్యవస్థ నడుస్తోందన్నారు. ప్రశ్నించిన రైతు ధాన్యం కాంటాలు నిర్వహించడం లేదని ఆరోపించారు. రైతులు బాగా నష్టపోతున్నారని అన్నారు. సకాలంలో కొనుగోలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఉగ్ర కాల్పులను ఖండించాలి

డోర్నకల్, ఏప్రిల్ 26: కశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులను ప్రతి ఒక్కరూ ఖండించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో యూటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను అంతమొందించాలన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు నివాళులర్పించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జీ వివేక్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, యూటీఎఫ్ మండల బాధ్యులు శంకర్, సాహెబ్‌అలీ, శ్రీనివాస్‌రావు, అమీన్, లక్ష్మిప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు రాకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్‌లో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్లో రైతుల కోసం నూతన షెడ్ నిర్మిస్తామని, వేసవిలో తాగునీటి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన మిర్చి, ధాన్యం కాంటాలకు ఆలస్యం కాకుండా వ్యాపారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని, శిథిలావస్థలో ఉన్న రైతుల విశ్రాంతి భవనం స్థానంలో నూతన భవనం నిర్మించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రైతుల కోసం నూతన మరుగుదొడ్లు, ప్రస్తుతం ఉన్న వాటిని వెంటనే మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసుకువస్తామని చెప్పారు. మార్కెట్ జేడీ శ్రీనివాస్‌రావు, డీడీ పద్మావతి అధికారులతో కలిసి మార్కెట్‌లో ఉన్న షెడ్లు, రైతులకు ఉన్న వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ షంశీర్, సూపర్‌వైజర్ రమేశ్, మార్కెట్ పాలకవర్గం డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సమర్థంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మరిపెడ, ఏప్రిల్ 26: ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను అధికారులు సమర్థంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుల వివరాలను ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదైన పేర్లు పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సిబ్బందికి సూచించారు. ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేయడానికి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. పురపాలక సంఘం కమిషనర్ కే నరేష్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ అనితాదేవి, వార్డు ఆఫీసర్ రాములు, యాకుబ్‌పాషా, లింగయ్య పాల్గొన్నారు.

నేడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న ప్రవేశాలకు ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆరో తరగతి ప్రవేశాలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ఏడో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా సీట్ల భర్తీ కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు పరీక్ష ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాల కోసం 9849761012 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

ప్రతాప్‌రెడ్డికి రెడ్యా పరామర్శ

మరిపెడ, ఏప్రిల్ 26: మండలంలోని ఎల్లంపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నెలకుర్తి ప్రతాప్‌రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శనివారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి రఘు, మండల కోఆప్షన్ మాజీ మెంబర్ ఆయూబ్‌పాషా, చిన్నగండి రాములు, గండి మహేశ్, గండి పుల్లయ్య, గండి వెంకన్న, గండి భార్గవ్, ఉర్లకొండ రవి, గండి అశోక్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

బయ్యారం, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీ 25వ ఏళ్లలో అడుగు పెడుతున్న వేళ ఎల్కతుర్తిలో జరిగే సభకు ప్రజలు కదలిరావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రగతి సాధించగా, కాంగ్రెస్ పాలనలో వెనకబాటుకు గురైందని పేర్కొన్నారు.

ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి, ఏప్రిల్ 26: ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పెద్దముప్పారం పల్లె దవాఖాన డాక్టర్ వాణి తెలిపారు. శనివారం మండలంలోని రామానుజపురంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. అత్యవసరమైతే తప్ప ఎండాలో బయకు వెళ్లొద్దని సూచించారు. ఏఎన్ఎం సుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

మునిగలవీడు చెరువు మట్టి తరలింపు

నెల్లికుదురు, ఏప్రిల్ 26: మండలంలోని మునిగలవీడు చెరువులో నుంచి ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. నిబంధలనకు ప్రకారం చెరువు మట్టిని తరలించేందుకు మైనింగ్, స్థానిక తహసీల్దార్ అనుమతులు పొందిన తర్వాత పొలాలకు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా చెరువు నుంచి జేసీబీతో మట్టి తవ్వి ట్రాక్టర్ల సాయంతో ఇటుకబట్టీలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే చెరువు మట్టి తరలింపును నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆలేరు చెరువును పరిశీలించిన డీఈ

నెల్లికుదురు, ఏప్రిల్ 26: సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆలేరు పెద్ద చెరువుకు గండిపడినందున పునరుద్ధరణ పనుల కోసం శనివారం ఐబీ డీఈ రాందాస్ చెరువును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రూ.49.50లక్షలు మంజూరైనందున చెరువు గండి మరమ్మతు ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువులోని నీళ్లను ఆదివారం బయటకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఐడీ ఏఈ ఆకుల సుష్మా, రైతులు ఉన్నారు.

మానుకోటలో క్యాండిల్ ర్యాలీ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 26 : కశ్మీర్‌లో ఉగ్రదాడికి ఖండిస్తూ జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు దుంపేటి లక్ష్మణ్ మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాల్లో దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్, ప్రధాన కార్యదర్శి సందీప్, బాబ